శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై!!
సద్గురు సాయినాథుని శరద్బాబూజీకీ జై!!

# గురుకృప

గురోపినతి మీ కరీ హృదయ మందిరీ యా బసా!
సమస్త జగవే గురు స్వరూప చీ ఠసో మానసా!
కరో సతత సత్కృతీ మతిహిదే జగత్పావనా!



ఓ సద్గురూ! నాహృదయ మందిరంలో నిలచి ఈ సమస్త జగత్తంతా
సద్గురు స్వరూపంగా భాసించేటట్లు చెయ్యి! ఎప్పుడూ జగత్కల్యాణ
కార్యాలు చెయ్యాలనే సద్బుద్ధిని ప్రసాదించు!

సంపుటి:2 సంచిక:8 త్రైమాసిక పత్రిక సెప్టెంబర్ -1999

## సాయివంటి దైవంబు లేడోయి లేడోయి !

ప్రజలందరి నోట సాయి నామం
పలకాలి! సర్వత్రా సాయి
రూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో
ముప్పిరి గొనాలి! సాయిపద
రవళులు మన హృదయ
కుహరంలోని నిశ్శబ్ద నిశీధిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద
వీచికల్లా సాయి జ్ఞాన సౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి! ఆ
సుజ్ఞాన సౌరభాల
ఆస్వాదనలో మన మనసులు
మత్తెక్కాలి! సాయి
ప్రేమామృతధారలు అంతటా
నిరంతరం వర్షించాలి!



సద్గురు
శ్రీ సాయినాథుని శరద్బాబూజీ

ఆ ప్రేమామృత ధారలలో
తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల
మత్తులో ఆనందంగా నర్తిస్తూ
'సాయి వంటి దైవంబు లేడోయి!
లేడోయి!!' అని అందరూ ఏక
కంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం,
ఆకాంక్ష! అదొక మధుర
స్వప్నం. ఆ స్వప్న సాఫల్యం
కోసం శ్రీ సాయినాథుని
అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించటమే మనం
చేయగలిగింది,
చెయ్యవలసింది.

---

## ఈ సంచికలో


| | | |
|---|---|---|
| 1. | సాయివంటి దైవంబులేడోయి!లేడోయి | |
| 2. | ఉన్నమాట - అనుకున్నమాట - | గురు బంధువులు |
| 3. | శ్రీ సాయినాథోపాసనకు సాటి మరేది | డా॥ సాయినాథుని శరద్బాబూజీ (సాయిపథం నుండి) |
| 4. | గురుదేవులపై భారం - సమస్యల భారాలన్నీ దూరం | సుబ్రహ్మణ్య శాస్త్రి |
| 5. | "గురువుకు విన్నవించు - సదా నీకు అనుగ్రహం లభించు" | కె. శివసత్యన్నారాయణ |
| 6. | గురుస్మరణతో - గురు దర్శనం | యస్. వీరాస్వామి |
| 7. | సద్గురుని విశ్వసించు - సదా రక్షణ లభించు | నాళం రాధాకృష్ణప్రసాద్ |
| 8. | సాయిపథం | కరలక్ష్మికుమార్ |
| 9. | బాబూజీ ఆధ్యాత్మిక ద్రష్టయా - సాహితీ స్వరూపమా - సాయి ఆళ్వారా | డా॥ యస్. సాయివరప్రసాద్ |

# ఉన్న మాట - అనుకున్న మాట

మేఘం నుండి ప్రవహించే నీటి యొక్క ప్రాథమిక రూపం తుంపర. ఆ తుంపరే అనంతర దశలో చినుకుగా మారుతుంది. ఆ చినుకుల ధారలతో ఏర్పడుతుంది చిఱు కాలువ. ఆ కాలువ సమాహారమే నదీ ప్రవాహం. ఆ నదుల సమాగమమే పెను సంద్రం.

తుంపరగా ఉద్భవించిన వాననీరు సముద్రంగా విస్తరించినట్లే ఒకనాడు స్వల్ప సంఖ్యలో వున్న గురుబంధువులు నేడు అసంఖ్యాకులైనారు. ఎందరో సాయిభక్తులు పలుచోట్ల జరుగుచున్న సత్సంగ కేంద్రాల ద్వారా గురువుగారి గురించి తెలుసుకుని. శిరిడీ చేరి, సాయినాథునితో బాటు గురూజీ దర్శనం కూడా చేసికొని తమ తమ సమస్యలను గురువుగారికి మనసా, వాచా విన్నవించుకొని స్వస్థత పొందుతున్నారు. అందుకు తార్కాణం ఇటీవలి గురుపౌర్ణమికి ఊహించిన దానికంటే అత్యధికంగా గురుబంధువులు శిరిడీ వచ్చి, గురూజీ దర్శనం చేసుకొని, వారి ఆశీర్వాదం తీసుకుని తమ సమస్యల నుండి స్వాంతన పొందటమే.

వివిధ భాషలు మాట్లాడే పలు ప్రాంతాల సాయిభక్తులు శిరిడీ వచ్చిన తరువాత మాత్రమే గురూజీ గురించి తెలుసుకుని, వారి దర్శనం చేసుకుని అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవించటం, జీవిత సమస్యల నుండి - బాధాతప్త హృదయాలనుండి ఊరట పొందటం మనం గమనిస్తూనే ఉన్నాం.

అయితే గురూజీ దర్శనంతో తృప్తిపొంది, గురూజీ ఆశీర్వచనంతో సమస్యల నుండి విముక్తి పొంది కృతజ్ఞతా భావంతో, గురు నామ స్మరణతో, గురు సేవాసక్తితో గడపటమొక్కటే గురుబంధువుల కర్తవ్యమని భావించక, గురూజీ నుండి తాము పొందిన అనుభవాలను, అనుభూతులను తోటి గురుబంధువులకు తెలియజేయాలి. తమ ఆనందాన్ని, కృతజ్ఞతను పదిమందికీ చాటి చెప్పాలి. అందుకు ఒక సాధనం సత్సంగ కేంద్రం కాగా మరొక ఉపకరణం "గురుకృప" పత్రిక. "సాయి ఊసుతో, సాయి ధ్యాసతో ఉండటం అనేదానికి అర్థం మనకు కలిగిన అనుభవాలను నలుగురితో పంచుకోవటమే" అని గురువు గారు పలు సత్సంగాలలో ప్రవచిస్తూ ఉంటారు.

గురుబంధువులు తాము పొందిన అనుభవాలను, గురులీలలను సత్సంగ కేంద్రాలలో చెప్పటానికి పరిమితం కాకుండా, వాటికి అక్షర రూపం ఇచ్చి మాకు అందిస్తే వాటిని "గురుకృప" ద్వారా నలుగురూ తెలుసుకునే అవకాశం కల్పించిన వారవుతారు. ఈ విషయంలో సత్సంగ కేంద్ర నిర్వాహకులు కూడా గురుబంధువులకు తగు సూచనలను, ప్రేరణను ఇచ్చి, వ్యాసాలు సేకరించి "గురుకృప"కు పంపించటం ద్వారా గురూజీ సేవలో పునీతులు కావాలని మా ఆకాంక్ష. తద్వారా "గురుకృప" పత్రికా నిర్వహణకు సార్థకత చేకూరగలదని మా విశ్వాసం.

గురుబంధువులందరికీ "గురుకృప" విజయదశమి శుభాకాంక్షలందజేస్తోంది. గురూజీకి జన్మదిన శుభాకాంక్షలు, జేజేలు పలుకుతూ శిరిడీలో, పవిత్ర గురుసన్నిధిలో కలుసుకుందాం.

\- గురుబంధువులు

# శ్రీ సాయినాథోపాసనకు సాటి మరేది?

- సాయిపథం నుండి

"ఉపాసకానాం కార్యార్థం ! బ్రహ్మణో రూపకల్పనమ్!"

'ఉపాసకుల సౌకర్యం కోసమే ఆ పరబ్రహ్మతత్త్వానికి రూపకల్పన చేయబడింది. ఎలా రూపకల్పన చేయబడింది? "ఆనందం బ్రహ్మణోరూపం - ఆనంద స్వరూపంగా" అని పరుశురామ కల్ప" మొ||న శాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయి.

శ్రీ సాయి "నన్ను ఆనంద స్వరూపంగా ధ్యానించు" అన్నారు. ఆనంద స్వరూపంగా ధ్యానించడమంటే తన స్వస్వరూపాన్ని ధ్యానించడమే. అందరికీ ఇలా ధ్యానించగలిగే పరిపాకం సామర్థ్యం వుండదు. అందుకే తనను ఆనంద స్వరూపంగా ధ్యానించమన్న బాబా, ఆ వెంటనే "అది నీకు సాధ్యపడకపోతే, రోజూ చూసే నా రూపాన్ని ధ్యానించు" అని కూడా అన్నారు.

"అక్షరావగమలబ్ధయే యథా! స్థూలవర్తుల దృషత్పరిగ్రహః; "

శుద్ధ బుద్ధ పరిలబ్ధయే తథా దారుమృణ్మయ శిలామయార్చనం!! అని శాస్త్రం. అంటే అక్షర జ్ఞానం కలిగించడానికై చిన్న పిల్లలకు చిన్నవీ పెద్దవీ గుండ్రనివీయైన రాళ్ళను చెక్కి చూపించే మాదిరిగానే, నిత్యము, శుద్ధము, బుద్ధము ఐన పరమాత్మ జ్ఞానం కలిగించేందుకు కొయ్య, మట్టి, రాయి మొ||న వాటితో విగ్రహాలు చేసి పూజిస్తున్నారు. అవి వ్యక్తిగతమైన కోరికలతో పూజించేవారు సగుణోపాసన చెయ్యాలి కానీ, నిష్కాముడైన సాధకునికి మూర్తి పూజ నిషేధమని కొందరనుకోవడం కద్దు. ఈ అభిప్రాయాన్ని మన పెద్దలు నిష్కర్షగా త్రోసిపుచ్చారు. అందుకే బాబా తాము స్వయంగా ఎన్నడూ విగ్రహారాధన చేయకపోయినా, విగ్రహపూజను ఎప్పుడూ నిరసించలేదు. కొన్ని సందర్భాలలో ప్రోత్సహించారు కూడా.

"సకామా సగుణోపాస్తిః, నృణాం భోగాయ కల్ప్యతే! నిష్కామా చిత్త శుద్ధ్యై ! ఇతిశాస్త్ర స్య నిశ్చయః!!"

(-"కోరికలుగలవారి భోగార్థమే సగుణోపాసన కల్పన చేయబడింది. నిష్కాములు కూడా చిత్తశుద్ధి కోసం సగుణోపాసన చేయవలెను. ఇది శాస్త్ర నిశ్చయము.")

శ్రీ సాయిబాబా ఒక సందర్భంలో అన్న మాటల్లో యీ భావమే వ్యక్తమౌతుంది. "మూర్తి పూజ మంచిదే! దానివల్ల ఏకాగ్రత కుదురుతుంది. అయినా బొమ్మ కూడా దైవమే!" అన్నారు బాబా సర్వాన్నీ భగవత్స్వరూపంగా దర్శించిన బాబాకు బొమ్మలు మాత్రం దైవం కాకుండా పోతాయా? అయితే కేవలం బొమ్మలే దైవం అని మనం భ్రమించరాదు.

"న దేవో విద్యతే కాష్ఠే! న పాషాణే అన్ మృణ్మయే! భావేతు విద్యతే దేవః! తస్మాద్భావోహి కారణం!!"

(-"కొయ్యలోను, రాతియందు, మట్టిలోను దేవుడు లేడు! భావమునందే దైవమున్నాడు. దానికి భావనయే కారణమై వున్నది.")

ఉపాసనకు భావనే బలం. భావనా బలం లేక ఉపాసన ఫలించదు. శివుడు, విష్ణువు, దేవి, గణపతి, కుమారస్వామి మొ||న దేవతా మూర్తులన్నీ ఉపాసకుల కార్యార్థం కల్పించబడినవే. ఆ ఉపాసనా మూర్తులకు

బలం ఉపాసకుని భావనే! అంతటా నిండియున్న ఆ పరబ్రహ్మ స్వరూపం ఉపాసకుడు ఏ రూపంలో భావిస్తే ఆ రూపంలో ఉపాసకుని భావనా బలాన్ని బట్టి - సాక్షాత్కరించడం జరుగుతుంది. ఇది దేవతోపాసనలోని కీలకం.

ఈ విధమైన దేవతోపాసనకు, శ్రీ సాయిబాబా వంటి సద్గురు మూర్తి యొక్క ఉపాసనకు ఒక భేదముంది. బాబాను ఉపాసించేటప్పుడు భక్తుని భావనకు బాబాయే బలం. ఉపనిషదాది వివిధ శాస్త్రాలలో వర్ణింపబడ్డ పరబ్రహ్మ తత్త్వానికి శ్రీసాయిబాబా జీవితం, ఆయన లీలలు, బోధనలు 'సజీవ వ్యాఖ్యానాలు'. ఎక్కడ ఎవరేమి చేస్తున్నా అది తెలుసుకొని, ఆ భక్తులకు (సందర్భావసరాలను బట్టి) తెలియజేయడం ద్వారా తాను సర్వకర్మసాక్షిననీ, ఏ జీవికి ఏ అనుభవం అయినా అది తన అనుభవమేనని చెప్పడం ద్వారా తాను సర్వజీవ హృదయాంతరస్థుడు, సర్వవ్యాపియనీ, భక్తుడు ఏ కష్టంలో వున్నా తక్షణం సహాయాన్నందించి భక్తరక్షణాపరతంత్రుడనీ,పంచభూతాలను ఆజ్ఞాపించగలిగే దివ్యశక్తి చేత, భూతపతి, గణపతియనీ, అన్ని దేవతా స్వరూపాలు, మహాత్ములు తమకంటే భిన్నం కారని నిదర్శనపూర్వకంగా నిరూపించి, సర్వదేవతా స్వరూపుడనీ, సకల సాధుస్వరూపుడనీ - బాబా అనుక్షణం, నిదర్శనా పూర్వకంగా నిరూపించారు. బాబాను ఉపాసించే భక్తులకు ఆయన రూపం చూడగానే ఆయన లీలలు, ఆ లీలల ద్వారా ప్రకటమైన ఆయన విశ్వాత్మ స్వరూపం అప్రయత్నంగా, అతి సులువుగా మనసుకొస్తాయి. దీనివల్ల, మనలోని భక్తిభావం ఒకవేళ బలహీనంగా వున్నా సరే, బాబా రూపమే మన భక్తి భావనకు బలం కలిగిస్తుంది. అంతేకాకుండా సర్వజీవ స్వరూపుడనీ ఎన్నో విధాలుగా మనస్సుకు హత్తుకొనేట్లు బోధించిన ఆయన లీలలు, తన రూపంలో కూడా సాయి వున్నాడు కదా - అనే స్ఫురణకు ఉపాసకునిలో క్రమంగా కలిగిస్తుంది. అది క్రమంగా ఆత్మానుసంధానానికీ, ఆత్మ సాక్షాత్కారానికి దారితీస్తుంది.

అంతేకాదు, ఎవరే దేవతలను ఉపాసించినా, ఆ పూజలన్నీ తనకు చెందాయని అసంఖ్యాకమైన తమ లీలల ద్వారా నిరూపించటమే కాక, ఆయా దేవతల ఉపాసనల ఫలంగా తమ దర్శన అనుగ్రహాలను ప్రసాదించారు. బాబా ఆయా భక్తులు పరిపాకాన్ని బట్టి కొందరకు బాబా ఆయా దేవతామూర్తుల, ఉపాసనలో శ్రద్ధను అచంచలం చేస్తే, జస్టిస్ రేగే వంటి మరెందరో భక్తులు దేవతోపాసనతో ప్రారంభించి, బాబా ఉపాసనకు పరిణితి చెందారు.

"అంతవత్తు ఫలం తేషాం! తద్భవత్యల్ప మేధసాం! దేవాన్ దేవ యజో యాంతి! మద్భక్తాయాంతి మామపి!!"

- అన్నారు సద్గురు మూర్తియైన శ్రీ కృష్ణుడు భగవద్గీతలో,(అంటే, 'అల్పమేధస్సులైన భక్తులకు అల్పదేవతా పూజల వల్ల అల్పఫలాలే లభిస్తాయి. ఇక నన్ను పూజించేవారికి అంతులేని మహాఫలములు కలిగి, చివరికి నన్నే పొందుతున్నారు' అని భావం.)

వివిధ ఉపాసనా దేవతలను పూజించిన వారికి, ఆయా దేవతా రూపాలతో తదాత్మ్యం చెంది, 'సర్వదేవ నమస్కారం సాయినాథం ప్రతిగచ్ఛతి అన్నట్లు, వారిని అనుగ్రహించారు బాబా, అలాంటప్పుడు వివేకంతో బాబానే 'అనన్యంగా' పూజించిన వారికి మరెంత ఫలమో కదా?

## గురుదేవులపై భారం - సమస్యల భారాలన్నీ దూరం

1995 సం|| అక్టోబరు 3వ తేదీ విజయదశమి

విజయదశమి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 28వ తేదీన బయలుదేరి ముందుగానే 3వ తేదీన షిర్డీ నుండి తిరిగి బయలుదేరేటట్లు ప్లానువేసికొని ఎవరికి చెప్పకుండా రిజర్వేషన్ చేయించుకున్నాను. 29, 30,1వ తేదీ వరకు గురువు గారి దర్శనం లభించలేదు. 2వ తేదీనైనా కనీసం దర్శనం లభిస్తుందేమోనని

నారాయణరావుగారిని కనుక్కోవడం జరిగింది. మాటల సందర్భంలో 3వ తేదీ రిజర్వేషన్ చేయించుకున్నాము, గురువు గారి దర్శన భాగ్యం లభిస్తుందా అని విచారించడం జరిగింది. 3వ తేదీ రాత్రి షిర్డీలో చాలా బాగుంటుంది, ఎందుకు రిజర్వేషన్ చేయించావు ఎవరికి చెప్పకుండా, అని నారాయణరావుగారు చివాట్లు పెట్టడం కూడా జరిగింది.

2వ తేదీ రాత్రి 12-30 గంటలకు గురువు గార్కి నమస్కరించడం జరిగింది. మాట్లాడటానికి కుదరలేదు. ఏమైనాగాని, గురువుగారితో మాట్లాడిగాని పోకూడదు అని నిశ్చయించుకొని, రిజర్వేషన్ కాన్సిల్ అయినా పర్వాలేదు అనుకొని 3వ తేది కూడా ఉన్నము. 5వ తేది మాకు అర్జంటు పని వుండటం వలన 3వ తేదీ వెళ్ళలేక పోతున్నాము అని మనసు క్షోభిస్తునే వున్నది. 3వ తేది ఫోనులో మాట్లాడి అర్జంటు పని కొంచెము వెనుకకు పొడిగిద్దామంటే సరియైన ఫోన్ దొరకలేదు. మనస్సు చిందరవందరగా వుంది. ఫోన్ కోసం డబ్బు వృధా అయింది. అపుడు మధ్యాహ్నం 2 గం॥ల సమయంలో గురువుగారు దర్శన అవకాశం కల్పిస్తున్నారని తెలిసికొని గురువుగారిని దర్శించి మాట్లాడి ఎంతో సంతోషంతో బయటకు వచ్చి, అదే రోజు సాయంత్రం బస్సులో హైదరాబాద్ కు వచ్చేయటం జరిగింది. తీరా అర్జెంటు పనికి అంత హడావిడి చేసి మనసు చిందర వందర చేసికొని షిర్డి నుండి బయలుదేరితే, ఆ అర్జెంటు పని నేను విజయవాడ వచ్చిన 24 రోజుల తర్వాత గాని జరగలేదు. మనము అనవసరంగా ప్లాను వేసికొని కంగారు పడటం కన్నా మన భారం ఆయన మీద(గురువుగారి మీద) పడవేసి నిశ్చింతగా కోర్చోవడం మేలని ఆ రోజు నుండి మాకు అనుభవమైంది.

సుబ్రహ్మణ్య శాస్త్రి
విజయవాడ సత్సంగం.

## గురువుకు విన్నవించు - సదా నీకు అనుగ్రహం లభించు

1995 సం॥లో నాకు (శరత్ బాబు) గురువుగారితో అనుబంధము కలిగినది. నేను ఆర్థికముగా బాగా కష్టపడుతున్న సమయములో నేను చేసి వదిలి వేసిన ఉద్యోగము తాలుకు ప్రావిడెంటు ఫండ్ రాకపోతే వాటి కోసం మరల ప్రయత్నము చేయుట మొదలుపెట్టినాను. ఆ సమయములో ఒక గురుబందువు రావూరి సీతారామయ్య గారు మా యింటికి సాధారణముగా వచ్చినట్లుగా వచ్చి మా ఆర్థిక విషయములు మాతో ముచ్చటిస్తూ, మధ్యలో తెనాలి కొత్తపేటలో జరిగే సాయిబాబా గారి సత్సంగమునకు పోయి నా బాధను అక్కడ వున్న శరత్ బాబు గారితో సాయిబాబాగరితో చెప్పుకొనమని సలహా ఇచ్చినారు.

ఆ సలహా ప్రకారము 1995 మార్చి నెలలో ఆ సత్సంగమునకు వచ్చి శరత్ బాబు గారి చిత్తరవును చూచి నమస్కరించి నా కోరికను చెప్పుకొన్నాను. ఆ విధముగా ప్రతి ఆదివారము సత్సంగములో పాల్గొంటు ఆ స్వామితో చెప్పుకొన్నాను. ఈ లోపల నాకు రావలసిన బకాయిలు ఇస్తామంటు మా ఆఫీసునుండి కాగితములు వచ్చినవి. అంతటితో నేను వూరుకోక ఆ సత్సంగమునకు వస్తూ అక్కడ గురుబంధువులతో సఖ్యత పెంచుకొని వారు చుట్టుప్రక్కల గ్రామాలలో చేసే సత్సంగాలలో పాల్గొని ఆనందము పొందుతూ వున్నాను.

తెనాలిలో సత్సంగ కేద్రములో నున్న కృష్ణమాష్టారు యొక్క ప్రోద్భలముతో విజయదశమికి శిరిడీ వెళ్ళినాను. అక్కడకు నేను రాత్రి సమయములో చేరినాము. అక్కడ శరత్ బాబు గారి ఆజ్ఞ ప్రకారము ఆ రాత్రి అంతయు గురుస్థానమునకు ప్రదక్షిణలు చేసినాను. ఆ మర్నాడు గురువు గారి దర్శనభాగ్యము కలిగినది. వారు మీటింగులో మాట్లాడి సలహా ఇస్తారనుకున్నాను. కాని నాకు వారి పాదస్పర్శ భాగ్యము కల్పించినారు. ఆ మర్నాడు మాకు వారి వ్యక్తిగతముగా ఇంటర్వ్యూలు ఇచ్చినారు. ఆ సమయంలో నేను వారి పాదములము నమస్కరించి నా ఆర్థిక పరిస్థితులను తట్టుకొనుటకు ఒక వుద్యోగము ఇప్పించి, మరల వారి దర్శన భాగ్యము కల్పించమని

కోరినాను. వారు దానికి "అలాగే" అని చిరునవ్వుతో పలికినారు. నేను వారి వద్ద నుండి విభూతి తీసుకొని మరియొక మారు నమస్కరించి బయటకు వచ్చినాను.

నేను తెనాలి వస్తూ హైద్రాబాదులో మా మిత్రుని కలిసి వెళ్దామని అక్కడే దిగినాను. అక్కడ వాళ్ళ బావగారు ఒక ప్రైవేటు కంపెనీలో ఆర్థికశాఖకు ఒక డైరెక్టరు. మర్యాద పూర్వకముగా వారిని కూడ కలిసినాను.

వారు నాతో అన్ని కుటుంబ విషయములు ముచ్చటించి "ఖాళీగా వున్నావు. మా కంపెనీ యొక్క బ్రాంచిలో పనిచేయగలవా?" అని అడిగినారు. నేను వెంటనే "చేస్తాను" అని సమాధానము చెప్పినాను. వారు నన్ను ఒక నెలరోజులు హైద్రాబాదులో వుంచి ట్రయినింగ్ ఇచ్చి వినుకొండ బ్రాంచికి పంపినారు. వారు నాకు తెలియకుండానే నాకు జీతమును అందరికన్నా ఎక్కువగా ఇచ్చినారు. ఎంత ఇచ్చినారంటే అందరికి నా జీతము పట్ల ఈర్ష్య కలుగునంతగా ఇచ్చినారు. ఈ విషయము మా యింట్లోను, సత్సంగములో మా గురుబంధువులతో చెప్పినాను. నేను అంతటితో మానుకొనక నాకు ఈ ఆధారమును చూపించిన శరత్ బాబు గురువు గార్కి, సాయినాథునికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు చెప్పుకొన్నాను.

ఇదే విధముగా నేను తెనాలి వచ్చినప్పుడు ప్రతి సారి ఆ సత్సంగములో పాల్గొనుచు శరత్ బాబు గార్కి నా కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.

నాకున్న బాధలు,సుఖాలు వారితో చెప్పుకొనుచున్నాను. వారిని ప్రతిదినము ఉదయముననే స్మరించుకొని నా దినచర్య ప్రారంభించుచున్నాను.

ఇదే విధముగా వారి అనుగ్రహము మా పై వుండవలెనని కోరుతూ నా అనుభవాలు గురుబంధువులందరికీ గురుకృప పత్రిక ద్వారా తెలియజేసే అవకాశము కల్పించినందులకు వార్కి నా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను.

23.6.96

ఇట్లు
శరత్ బాబు గురువుగారి శిష్య పరమాణువు
కె. శివసత్యనారాయణ, తెనాలి.

## "గురుస్మరణతో - గురుదర్శనం"


గురుకృపతో గురుబంధువుల అనుభవాలు చదివిన తరువాత, ప్రతిక్షణం గురుప్రేమను అనుభవిస్తూ అనేక అనుభవాలు గురువుగారి ద్వారా పొందుతున్న నేను ఒకటి రెండు అనుభవాలు గురుకృప పత్రికకు వ్రాసి పంపాలని తలచి నాకున్న అనేక అనుభవాలలో ఒక్కటి వ్రాసి పంపుతున్నాను.

శిరిడీకి 300 మైళ్ళ దూరంలో మధ్యప్రదేశ్ లో మేము వుంటాము. నాకు గురువుగారితో పరిచయము 1988 సాయిపథం పత్రిక ఆవిష్కరణ అప్పుడు మా వియ్యంకుడు కొండయ్య గారి ద్వారా కలిగింది. అప్పటి నుండి గురువుగారి దర్శనం చేసుకొంటూ వున్నాను. గురువుగారి శిరిడీలో స్థిరపడిన తరువాత వారిని గురువుగా స్వీకరించి వారి దర్శనం తరచుగా చేసుకొంటున్నాను.

మేము వున్న చోటు నుండి 5,6 గంటల ప్రయాణం చేసి శిరిడీ చేరవచ్చు. మేము మామూలుగా పగలు బయలుదేరి 7,8 గం||లకు శిరిడీ చేరి గురువుగారి దర్శనము చేసుకొని తరువాత బాబా దర్శనము చేసుకొంటాము. ఇది ఒక నియమంగా పెట్టుకొని జరుపుకొంటున్నాము. 3సం|| క్రిందట (తారీకు గుర్తులేదు) మంచి వేసవిలో శిరిడీ పోవాలనుకొన్నాను. పగలు బస్సు ప్రయాణం కష్టము. రాత్రి 12 గం||లకు బయలుదేరి బస్సులో కూర్చున్నాను. తర్వాత నాకు ఆలోచన కలిగింది.

బస్సు ఉదయం 5 గం||లకు శిరిడీ చేరుతుంది. గురువు గారి దర్శనము రాత్రి 8 గం||లకు కాని కాదు. గురువుగారి దర్శనము కాకుండా మందిరానికి పోకూడదు. ఏమి చేయాలి? సాయంకాలం దాక ఎలా గడపాలి? "గురుదేవ! ఏమి చేయమంటావు? దీనికి పరిష్కారము ఎట్లా?" అనుకొంటు గురువుగారినే స్మరించుకొంటు 5 గంటలు బస్సులో నిద్రపోకుండా గడిపాను.

ఉదయం 5 గం||లకు బస్సు శిరిడీ చేరింది. సూట్ కేస్ తీసుకొని బస్సు దిగాను. ఈ టైం లో ఆశ్రమానికి పోవుటకు కూడా వీలుకాదు. సరే రూం తీసుకొని స్నానాదులు ముగించుకొని తరువాత ఆలోచిద్దామని నడుచుకొంటు పోతున్నాను. గురుస్థానం ప్రక్కన వున్న సెంటర్ కి వచ్చాను. నాకు కొంచెము దూరంలో S.V.L.నారాయణరావుగారు నడచిపోతు కన్పించారు, "ఏంటి 5 గం||లకు సార్ ఇక్కడ వున్నారే" అనుకొని త్వరగా నడిచిపోయి వారిని కల్సినాను. అంతే కరెంట్ షాక్ తగిలినట్లు అయింది. వారికి కొంచెము ముందు మన కదలాడే దైవము గురుదేవులు అమ్మగారితో కలసి నడచిపోతున్నారు. అప్పుడు నా ఆనందము ఎలా వుంటుందో మీరే ఊహిచుకోండి.



పార్వతిదేవితో కలసిపోతున్న ఆ పరమేశ్వరునికి ఆ రోడ్డు మీదే ప్రణమిల్లబోయాను. S.V.L. గారు రోడ్డు మీద వద్దు అని చెప్పారు.

వారందరితో కలసి ఆశ్రమం దాక నడుచుకొంటు పోయాను. ఆశ్రమం చేరిన తరువాత ఆశ్రమం బయటే నమస్కరించుకొనేందుకు S.V.L. గారు పర్మిషన్ ఇచ్చారు. గురువుగారికి సాష్టాంగ వందనము చేసుకొని లేచాను. గురువుగారు "చూసావా నీ సమస్య ఎట్లా పరిష్కరించానో" అన్నట్లు నా వైపు చూస్తూ "ఎప్పుడు వచ్చావు" అని అడిగారు. ఇప్పుడే వస్తున్నాను అని చెపుతూనే వున్నాను; ఇంతలో గురువుగారు క్రిందకు వంగి ఏదో చేతితో తీసుకొని నా చేతిలో పెట్టారు. చూసుకొంటే చాక్ లేట్, ఆ చీకట్లో అది అక్కడికి ఎలా వచ్చిందో నా కర్థము కాలేదు. సమయానికి వారివద్ద ఊది లేదు చాక్ లేట్ ఇచ్చి తృప్తిపరిచారు.

5 గంటలు నిద్రపోకుండా గురువు గారి స్మరణే చేసుకొంటు వచ్చిన ఫలితమే ఊహించటానికి వీలుకాని గురువుగారి అపూర్వ దర్శనం మనస్సులో ప్రార్థిస్తే ఏ కోరికయిన తీర్చగలనని గురువుగారు రుజువు చేసారు.

పల్సద్, మహారాష్ట్ర
1999

గురుబంధువు.
ఎస్. వీరాస్వామి.

## సద్గురుని విశ్వసించు - సదా రక్షణ లభించు

1995 సం|| సెప్టెంబర్ నెల్లో నాకు నా కుడిచేయి పనిచేయలేదు.నేను డాక్టర్ని సంప్రదించి వారి సలహా మేరకు బ్రైన్ స్కానింగ్ తీయించాను. నాల్గు నెలలకు తగ్గవచ్చని స్కానింగ్ చూచి డాక్టర్ గారన్నారు. మా బావగారు అద్దంకి మంగారావుగారు తెనాలిలో ఉంటారు. వారికి ఈ విషయాన్ని చెప్పాను. సాయినాథుని

శరద్బాబూజీ గారిచ్చిన "ఊదీని" పంపి, దానికి ప్రతి రోజు నీళ్ళలో వేసికొని త్రాగమని, సాయిసచ్చరిత్రము పారాయణ చేయమని చెప్పినారు. అలాగే చేశాను. పారాయణ పూర్తి చేసిన దరిమిలా నా చేయి పూర్తిగా నయమయినది. డాక్టర్ గార్ని మరో సారి సంప్రదించగా పూర్తిగా తగ్గినదని చెప్పారు. ఆ తరువాత మేము విజయవాడలో నవంబరు 5వ తేదీన మా ఇంట్లో కృష్ణా మాష్టారితో సత్సంగం చేయించినాము. ఆ రోజునుంచి ప్రతి ఆదివారం రాత్రి 7 గం., 8గం. వరకు సత్సంగం మా ఇంట్లో చేసుకుంటున్నాము.

23-12-95న మేమంతా శిరిడీకి వెళ్ళి బాబాగారిని, శరద్బాబూజీ గారి దర్శనము చేసికొనినాము. తిరుగు ప్రయాణములో నేను శిరిడీ బస్టాండ్ లో ఫుట్ బోర్డ్ వద్ద నిలబడి వున్నాను. బస్సుకు ముందు భాగంలో గల 8 అడుగుల ఎత్తు 10 అడుగుల వెడల్పు గల బస్సు అద్దము AIR BREAK వలన పగిలిపోయి నా మీద పడినది. అతి సమీపములో ఉన్నప్పటికి దెబ్బతగలలేదు. చిన్న గాయమైనా కాలేదు. ప్రమాదం జరగకపోవటానికి కారణం గురువుగారి అనుగ్రహమే. మా ఇంట్లో జరిగే సత్సంగ విషయం వారికి చెప్పి ఆశీర్వచనాన్ని పొందాము.

3-6-96 లో నేను, నా భార్య, ముగ్గురు పిల్లలము కలిసి శిరిడీ వెళ్ళేందుకు రిజర్వేషన్ చేయించాము. మా చిన్నబ్బాయి మా అత్తగారింట్లో ఉన్నాడు. మా ప్రయాణం విషయం తెలిసి మా అత్తగారు 31-5-96న ఒంగోలు నుండి విజయవాడకు కార్లో వస్తుండగా మంగళగిరి చెక్ పోస్ట్ వద్ద టాక్సీ ఎదురుగా వెళ్లుతున్న లారీ క్రిందికి దూకుకొని వెళ్ళింది. మా అబ్బాయి కూర్చొని ఉన్న ముందు భాగమంతా నుజనుజ్జయినను మా అబ్బాయికి ఎలాంటి దెబ్బగాని, గాయముగాని కాలేదు. ఇదంతా గురువుగారి దయని అనుకొని ఆనందంగా శిరిడీకి వెళ్ళి 9-6-96న తిరిగి వచ్చాము.

నాళం రాధాకృష్ణప్రసాద్, విజయవాడ
30-6-96

## సాయిపథం

శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహరాజ్ కి జై
సద్గురు శ్రీ సాయినాథుని శరత్ బాబూజీకి జై...

శ్రీ సాయినాథుని శరణు కొరకు శిరస్సు వంచి కరములు చాచి
ప్రార్థించిన ఫలితమా ! ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

ఏది సాయితత్త్వం, ఏది సాయిధ్యానం, ఏది సాయిమార్గం అనే
సందేహసంద్రంలో మునిగిన నాకు సకల సందేహ నివృత్తికి మార్గం
ఈ (నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

శ్రీ సాయి, శరత్ గురుల అపూర్వ లీలామహిమలే ఆధార పీఠాలుగా అవతరించి
రవి అస్తమించని సాయి రాజ్యం ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

ఆ సాయిశరత్ ల అపూర్వ ఆశీస్సులను, అభయహస్తాన్ని అందిస్తూ
అతి సునాయాసంగా మనసు మన గమ్యంబు చేర్చేదే ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

ఆనందాతీతం, వర్ణింపరహితం, వివరింపతగం, ఊహింప అసాధ్యమైన
సాయిశరత్ లీలలనుభవించుటకు అతి సుగమ మార్గం ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

సిరులు లేవని చింతేల? కోర్కెల యందు ఆర్తి ఏల? కష్టాల కొలిమిలో కన్నీరు ఏల?
దాపరికం ఏల? అందు, ఇందు, ఎందెందు అన్నింటికి అండ ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

ఆలోచించు సాయినాథుని శరణు కొరకు, ఆచరించి ఆనందించు శరత్ గురుబోధనాపథం
శరత్ గురు కరుణా పథానికే రాజబాట ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

నిండు హృదయంతో, నిస్వార్థ వదనంతో స్మరించు సాయిశరత్ నామం,
అది అందించు నీకు ఊతం సర్వసుజ్ఞాన కల్పవృక్షమైన ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

అలుపు, అహంకార, అసూయ, ఈర్ష్య, కుల, మత రహిత పథం,
ఆత్మవికాసానికి ఆది మెట్టు ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

అందరినోట సాయిశరత్ గురునామం - అదియే జీవితాభ్యుదయరాగం,
నవజీవనా మార్గదర్శి మన ఈ(నా) సాయినాథుని శరత్ గురు సాయిపథం!!

కర, లక్ష్మీకుమార్, B.Sc.,
తెనాలి. 30-9-99



ఆ చేయి - ఎంత హాయి భాగము - 6

## బాబూజీ ఆధ్యాత్మిక ద్రష్టయా - సాయితీ స్వరూపమా - సాయి ఆళ్వారా

**నా ప్రశ్న** :- బాబాను సుళువుగా పట్టుకోవటానికి సులభమైన ఉపాయముంటే చెప్పండి సార్ ... అని అడిగాను(మార్చి 99 సంచిక)


**గురుదేవులు** :- కొంచెంసేపాగి ... సద్గురువును యుక్తితో పట్టుకోవటం సాధ్యమౌతుందా! ఉపాయాలకు మన ఊహల పరిధికి ఆయన మనకు అందుతారా? భాగవతాన్ని చదివావా?

**నాతోనేను** :- నా ప్రశ్నకు భాగవతానికి సంబంధమేమిటని నాలో నేననుకుంటూనే "స్వామి" ఎక్కడో ముడివేయబోతున్నారని భావించి "చదివానని" నెమ్మదిగా అన్నాను. ఎందుకంటే వారు చదివినంత చక్కగా, వారు అర్థం చేసుకున్నంతగా నేను చదవలేదు. అర్థం కూడా తెలియదు. వారి సునిశిత పరిశీలన ముందు నా విజ్ఞానమన్నది సముద్రములోని కాకిరెట్ట వంటిదని ఆ తరువాత తెలిసింది. ఎందుకంటే వారు భాగవతార్థాన్ని వివరించటమేకాకుండా, "పోతన" గారి పదప్రయోగాలను, వారి వైరిసమాసాలను, పదనిర్మాణ చాణతను, ప్రయోగించిన విధానమును వివరిస్తుంటే నేను తల వాల్చుకోక తప్పలేదు. సిగ్గుపడిపోయాను. నా అవస్థను గమనించి నన్నింక ఇతరుల ముందు చిన్నబుచ్చటము వారికిష్టం లేకనేమో పదప్రయోగాలు, విశేషార్థాలను వారు చెప్పక నా ప్రశ్నకు సమాధానంగా హిరణ్యకశ్యపుని కథ చదివావా?

అని అడిగారు.(పై సంఘటన జరిగినప్పుడు S.V.L. గారున్నారు. అప్పుడప్పుడు పై విషయంగా నన్ను దెప్పి పొడుస్తుంటారు.)

నేను :- చదివానని వినయంగా తలవంచాను. అందులో మళ్ళీ ఏమడుగుతారోనను సంశయము. వారు వివరిస్తుంటే శ్రవణోపేయముగా, సాహిత్య పిపాసకులను రంజింప చేస్తుంది. రసస్ఫూర్తిని కలిగింపచేస్తుంది. వారు చెప్పిన విశేషాలను విని ఆ తరువాత అనర్గళంగా అందరి ముందు చెప్పి ప్రశంసలందుకొన్నాము. కృషి గురువుగారిది కీర్తి మా అందరిది. నేను చెప్పిన విషయాలన్నీ గురువుగారు చెప్పినవే. ఓ రోజున త్యాగరాజు కీర్తనలను వివరించారు. మరోసారి, తిక్కన పదప్రయోగములను వివరించారు. ఇంకొకసారి రాయలవారిని, తరువాత, కంచెర్ల గోపన్న(రామదాసు) ఇలా ఎన్నింటినో చెప్పేసరికి. ఈయన ఆధ్యాత్మిక ద్రష్టయా లేక సాహితీ కోవిదుడా? అనిపించి, ఈయన సవ్యసాచి, అనుకున్నాను.

గురువుగారు :- ఎంతో యుక్తిగా బ్రహ్మను ప్రార్థించి, చావులేని వరాన్ని పొందానని హిరణ్యకశ్యపుడనుకున్నాడు అవునా? అతడడిగిన వరములోనే అతడిని ఎలా సంహరించాలో తెలిసికొని వేరు అవతారము ఆవిర్భవించినది. తానెంతో తెలివిగా భూమి, ఆకాశము, రాత్రి,పగలు, జంతువులు, మృగాలు, శస్త్రాలు, అస్త్రాలు, ఆయుధాలు, జలచరాదులు, పురుషులు, స్త్రీలు, ఎవ్వరు చంపలేని విధముగా వరాన్ని అడిగాననుకున్నాడు. యుక్తులు, దేవతలయందు, అవతార పురుషుల ముందే, పనిచేయక, నిర్వీర్యమైపోతే బాబాలాంటి సద్గురువు ముందు యుక్తులు, సులభోపాయాలు పనిచేస్తాయా, చివరికెలా మరణించాడో హిరణ్యకశ్యపుడు తెలుసుగదా...



నేను చెప్పబోతుండగా కల్పించుకొని.

S.V.L. గారు :- "పండితులు" వారికి వేరే చెప్పాలా? అన్నారు.

గురువుగారు :- చక్కని మందహాసాన్ని చేసారు.

నేను :- నేను గూడా హాయిగా నవ్వుకున్నాను.

S.V.L. గారు :- నా వైపే తదేకంగా చూస్తూ, ఇతనికి మీరు భాగవతం చదివుండరని అనుకున్నాడేమోనన్నారు.

నా ప్రశ్న :- అలాగైతే... బాబా అనుగ్రహము పొందేదెలా?

గురువుగారు :- నేను ముందే చెప్పానుగా, ఆయన మీద ఆధారపడటమే.

నా ప్రశ్న :- ఆధారపడటమన్న విషయంలో అది అందరికి సాధ్యపడేదేనా? మీలాంటి మహాత్ములకు, కారణజన్ములకు గాని....

గురువుగారు :- నా మాట పూర్తికాకుండానే అందుకున్నారు. (వారిని ప్రశంసించడము వారికి ఇష్టముండదు.) మహాత్ములను, కారణజన్ములను ఉద్ధరించటానికే కాదు బాబా వచ్చింది. సామాన్యునికిగూడా

ఆయన అనుగ్రహం లభిస్తుందయ్యా! బాబా చరిత్రను బాగా అధ్యయనం చేయి. శ్రద్ధగా చేయి. అలా చేస్తే ఎవ్వరికైనా అవగత మౌతుంది!

నా ప్రశ్న :- అందుకు తగిన మార్గాన్ని సెలవీయండి. స్వామి.

గురువుగారు :- సాధన - భక్తి - నామజపం - ప్రేమ, శ్రద్ధ - మంచి హృదయ భావన, ఇత్యాదులెన్నో వున్నాయి. అవన్నీ అనుగ్రహానికి మార్గాలే కదా!


నా ప్రశ్న :- మంచి హృదయము - భావన - అంటే?

గురువుగారు :- ఎదుటి వారిని ప్రేమించటము. ద్వేషభావనను రానీయకుండా ప్రయత్నించటము. సహాయతాగుణము మొదలగునవి.

నా ప్రశ్న :- అదెలా ఒనగూరుతుంది.

గురువుగారు :- త్యాగగుణము వలన

నా జీవితమంతా ప్రశ్నార్థకంగానే మిగిలిపోతుందేమోనని అనుగ్రహించే విషయంగా ఆర్తి + ప్రేమల కలగలుపే త్యాగమని వివరించేందుకు, ఈ మట్టి బుఱ్ఱకు అర్థమయ్యేందుకు ఓ చక్కని ఆఖ్యానాన్ని వివరించారు గురువుగారు.



ఆళ్వారులనువారు పండ్రెండుమంది. వారిలో


1. పొయిగై ఆళ్వారు, 2. పూదత్తాళ్వారు, 3. పేయాళ్వారు 4. ముదలాళ్వారులను వారు ఒకే కాలానికి చెందినవారు. సమకాలీకులు. పొయిగై ఆళ్వారులు కీర్తన గావించుకొనుచు తిరుక్కోయిలూరు అనే గ్రామానికి సూర్యాస్త సమయానికి చేరారు. ఉన్నఫళంగా తుఫాను సంభవించేసరికి ఆళ్వారులు గ్రామ గమిడిలో ఖాళీగా వున్న చిన్న పూరి గుడిసెను చూచి అందులో తలదాచుకొను నిమిత్తముగా ఏగి అంతటి నిశీధిలోను భగవన్నామ సంకీర్తనమే చేస్తున్నారు. దీపపు కాంతి గూడా లేని ఆ కుటీరములో దట్టమైన చీకటి రాజ్యమేలుతున్నది. అలాంటి కటిక చీకటి భయంకరమైన పెనుగాలులు, జోరున వర్షములో వెలుపలినుంచి అయ్యా బయట వానగాలులు భయంకరంగా వీస్తున్నవి. తలదాచుకొనుటకు కొంచెము చోటివ్వగలరాని అడిగినారు. పూదత్తాళ్వారు విన్నంతనే పొయిగై ఆళ్వారులు తటాలున లేచి కూర్చొని అయ్యా! శీఘ్రముగా లోనికి రండు ఒకడు సాగిలపడి పడుకోగల్గిన తావులో ఇద్దరు సుఖముగా కూర్చొనవచ్చును. రండు, దయచేయుండని ఆహ్వానించెను. ఆ కాళరాత్రిలో ఎవరికెవరో తెలియకుంది. ఇద్దరున్నారను విషయము తెలిసినా! ఎదుటి వారెవరనునది ఎవ్వరికి తెలియదు. ఇలాంటి సమయములోనే 'అయ్యలారా' వర్షమధికమౌతున్నది తలదాచుకొనుటకు తగినంత తావీయగలరాని! మూడవ వ్యక్తి (పేయాళ్వారు) బయటినుంచి అడిగెను. చలిగాలికి, వర్షాధిక్యతను భరించలేక వణకుచు అడిగిన ఆ కంఠధ్వనిని విన్నంతనే తటాలున ఇద్దరూ లేచి నిలబడి రండి - దయచేయండి. ఇద్దరు సుఖముగా కూర్చొనుటకు అవకాశమున్న ఈ గమిడిలో ముగ్గురు నిలబడవచ్చును. రండి - దయచేయండని స్వాగతించిరి. ఈ మువ్వురు ఒండొరులను ఆనుకొని నిలుచున్నారేగాని ఎవరికెవరో - ఎవరెవరో ఎవ్వరికి తెలియదు. ముగ్గురు నిలబడే ఉన్నారు. ఇంతలో నాల్గో వ్యక్తి వాకిట నిలబడి (ముదలాళ్వారు) ఆర్యా! బయటి బాధను భరించలేకున్నాను, లోనికి వచ్చుటకు అనుమతించగలరాని అడుగగా, వాస్తవానికి నాల్గవ వ్యక్తికి చోటివ్వవలెనన్నచో ఎవరో ఒకరు వెలుపలికి

రావలెను. ఇంతవరకు నేను లోపలున్నాను గదా! కొత్తవానికి చోటివ్వవలెనుగదా? నేను బయటికి పోయి వారికి తావిచ్చిన మంచిది గదా? ఇంతవరకు నేను వర్షబాధకు దూరమై విశ్రాంతి నొందితిని. ఆకలి తీరినవాడు ఆహారము మరుసటి రోజుకు దాచుకొనుటకంటే ఆకలితో వచ్చినవానికి అందించుట సాధు ధర్మము గదా? కావున నేను వెలుపలికి పోవుట మంచిదను భావము ఏకకాలములో మువ్వురికి కలిగెను. స్వార్ధరాహిత్యమున, కరుణ రసము జాలువారునట్లుగా ఎవరికి వారే మరొకరి ప్రమేయము లేకుండా వెడలిపోయిరి. ఈ సంఘటన గమనించిన ముదలాళ్వారులు అయ్యో నా కోసముగా ఈ మువ్వురు ఇబ్బంది పడినారే. నా సుఖము కొరకు వీరు కష్టపడుట భావ్యమా! అని భావించి అన్నలారా! మీరు బయటకు వెడలవలదు. నేను ఒక్కడినే ఒక్కని కోసముగా ముగ్గురు నష్టపోరాదనుచుండగానే ప్రకృతి శాంతించి విచిత్రరీతిన మారిపోయి వెలుగులు విరజిమ్మెను. ఇప్పుడు ఎవరికి తలదాచుకొను అవసరము లేదు. స్వార్థరాహిత్యమైన ప్రేమకు నిదర్శనము గదా! ఈ సన్నివేశము. బాగా ఆలోచించిన కొలది ఇందులోని త్యాగశీలత మనకు అర్థం కాగలదు. మన సుఖం, మన స్వార్థం ప్రధానంగా భావించే వారికి త్యాగగుణములోని మాధుర్యం అర్థంకాదు.

నా ప్రశ్న :- ఆళ్వారులంటే - అర్థమేమిటి - జాతివాచకమా?

గురువుగారు :- కాదు కాదు. ఆళ్వారులంటే లోతు తెలిసినవారని అర్థము. భగవంతుని ఆరాధిచుటలోని ఆనందములో "లోతుల"కు పోయినవారని అర్థము.

రామానుజుల గురించి తెలుసుగా!



నేను :- పేరు వింటమేగాని చరిత్రపరముగా తెలియదు.

గురువుగారు :- మీ కృష్ణమాచారి గారితో ఎప్పుడు ప్రస్తావించలేదా?

నా ప్రశ్న :- వార్ని నేను అడగలేదు.

గురువుగారు :- అడిగి చూడండి. మీ అయ్యవారే మంటారో(కృష్ణమాచార్యుల వారు) రామానుజుల గురించి.

నా ప్రశ్న :- మీరు చెప్పండి సార్. మీరు చెప్పితే నా హృదయానికి బాగా హత్తుకొనిపోతుంది. చెప్పండి సార్. అని అర్థించాను.

గురువుగారు :- శంకరాచార్యులవారిలోని పాండిత్యము, రామానుజల వారిలోని సామాజిక స్పృహలు గొప్పవి. దీన జనోద్ధరణ భగవదానుగ్రహము అందించు విషయములో కులమతాలకు అతీతంగా సాగిపోయింది. రామానుజుల వారిలో ద్వయ, మంత్ర మహార్థాన్ని గ్రహించాలని రామానుజులవారు గోష్ఠి పూర్ణ నామాంతరులైన "తిరుకోష్టియూరునంబి" వారిని ఆశ్రయించేందుకై తిరుకోష్టియూరు వెళ్ళినారు. ఆ మహానుభావుని దర్శించి, పాదాబ్జములను శరణువేడి ద్వయమంత్ర మహార్థమును ఉపదేశించమని అర్థించారు. గోష్టిపూర్ణులు రామానుజుల శ్రద్ధనును పరీక్షించదలచినవారలై పెదవి విప్పలేదు. ఈ రీతిగా పదునెనిమిది పర్యాయములు వెళ్ళిరావటం తటస్థించింది. రామానుజుల వారిలోని, శ్రద్ధ, సబూరి గోష్టీ పూర్ణులకు ముచ్చటగొల్పి ఉపదేశానికి వచ్చే ముందు దండ, ధ్వజాలతో ఒంటరిగా రమ్మని ఆదేశించారు.

మరురోజు, కూరేశులను, దాశరధీయను వారలను వెంటబెట్టుకొని రామానుజులు వెళ్లగా, గోష్ఠీపూర్ణులు గమనించి, నేను చెప్పినదేమి? నీవు చేసినదేమి? అని ప్రశ్నించారు. స్వామి, తాము దండ ధ్వజాలతో రమ్మని నన్ను ఆదేశించారు, దాశరధీ నాదండము, కూరేశులు నాకు ధ్వజమని సమాధానమిచ్చారు రామానుజులు. గోష్టిపూర్ణులు హృదయము ఈ సమాధానికి ఆర్ధ్రత చెంది ముగ్గురికీ ద్వయ మంత్ర రహస్యార్ధాన్ని వివరించారు.

ఈ రహస్యార్ధాన్ని ఎన్నడు, ఎవ్వరికి, ఎప్పుడు, ఎలాంటి సందర్భంలోనైనా వివరించవద్దని, అతిగోప్యముగా ఉంచవలసినదని ఆదేశించారు. గోష్టిపూర్ణులు అలానే వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఎనిమిది అక్షరాలు మూడు పదములున్న ఓం, నమో నారాయణాయ|| అనే మంత్రాన్ని ఉపదేశంగా పొందారు రామానుజులు.

ఈ మంత్రము ఉచ్ఛరించినందువలన, మంత్రార్ధమును అర్ధముచేసుకొనుటవలనను, మోక్షమన్నది సంప్రాప్తించునని గురూపదేశమై ఉన్నది. అట్టి మోక్షము ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే పరిమితము కారాదన్నది రామానుజుల అభిభాషణము, అభిమతము గూడా. పై విధముగా జరిగినచో, వైష్ణవమత మహాదాశయానికే మాయని మచ్చ. భాగవతాచారానికే తీరని తప్పిదమని రామానుజుల వారు భావించారు. మరునాటి ఉదయం మహామంత్రమును ఆలయ గోపురపు పై భాగమున కెక్కి గ్రహించిన విజ్ఞానమంతటిని దాపరికము లేకుండా బహిరంగంగా ప్రకటించారు. "ఓం నమో నారాయణాయ" అన్న మంత్రమును.

ఈ వార్తెరిగి రామానుజులను తన సమీపానికి రప్పించారు గోష్టిపూర్ణులవారు. మంత్రార్ధమును వివరించినందుకు, ప్రతిజ్ఞోల్లంఘనము గావించినందుకు మండిపడ్డారు. మందలించారు. ఈ నేరానికి ఫలితంగా నీకు నరక లోకము సంప్రాప్తిస్తుందనినారు. రామానుజులు ఏ మాత్రము కలత చెందక, కలవరపడక, కరాంజలి ఘటించి, వినయముగా సాదరముగా, స్వామి నాకు నరకమును గూర్చిన చింతలేదు. ఈ మహామంత్రార్ధము వలన ఇంతమంది భగవంతుని సన్నిధికి చేరగల్గినప్పుడు నేను నరకానికి వెళ్లితే మాత్రమేమనినారు.

ఈ సమాధానం గోష్టి పూర్ణుల వారిని కదిలించివేసింది. తన వైష్ణవ పరిజ్ఞానమంతా సిద్ధాంత స్థాయిలో ఆరంభములోనే ఉంది. కాని రామానుజులవారు తత్త్వస్థాయిని అనుష్ఠిస్తున్నారు. భగవంతుని అస్తిత్వాన్ని సామాన్య మానవునికి నిరూపించుతు అందుబాటు బాటలో పయనించేలా చేస్తున్నాడనిపించింది. గోష్టిపూర్ణుల వారికి. ఏ సిద్ధాంత బలమైనా సర్వజనోపకారంగా సర్వులు అనుష్ఠించుట లోనే నిరూపితమౌతుందని భావించారు. గోష్టిపూర్ణులకు రామానుజుని హృదయము అవగతమై మూర్ధఘ్రాణముగావించి ఆశీర్వదించి "ఇంబెరుమా" అని వారిని సంబోధించారు.

ఈ ఆఖ్యానము విన్నాక శరద్బాబూజీగారు "సాయి ఆళ్వార్" అని అన్పించినది.

నా ప్రశ్న :- బాబా ఒకప్పుడు వారిచ్చిన స్టేట్ మెంట్ ని ఈనాడు మిమ్మల్ని చూచిం తరువాత మార్చుకోవాలనిపిస్తుందన్నాను. "ఏమా స్టేట్ మెంట్ జూన్ 99 సంచికలోని ప్రశ్నకు ఉత్కంఠత కల్గించే సన్నివేశానికై ఎదురుచూద్దాము.

30-9-99

గురుచరణములకు వందనములతో
డా|| యస్. సాయివరప్రసాదరావు
రేపల్లె.